క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తిమ్మాజిపేట: మండలంలోని గొరిట 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సోమవారం ఏఈ ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. గొరిట, చేగుంట, బాజీపూర్ గ్రామాల్లో ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



తాడూరు: శ్రీరామ నవమి సందర్భంగా మండలంలోని సిర్సవాడ, ఐతోలు పాఠశాల విద్యార్థులకు సోమవారం మన గుడి మన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాంరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



పెంట్లవెల్లి: మండలంలోని పలు పాఠశాలలను సోమవారం ఎంఈఓ ఇమ్మాన్యుల్ తనిఖీ చేశారు. మండలంలోని మంచాలకట్టలో యూపీఎస్ పాఠశాలను ఆయన తనిఖీ చేసి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు పట్టికలను, ప్రొగ్రెస్‌లను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రధానోపాధ్యాయుడు రమేష్‌కు సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

న్యాయ సేవలపై అవగాహన

కొల్లాపూర్ రూరల్: మండలంలోని అమరగిరిలో పాలమూరు యూనివర్సిటీ కొల్లాపూర్ పీజీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా సోమవారం న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ పాంగలి రాజేష్ పలు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి సంతోష్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ శిరీష, సురేందర్ సదానందం, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ



కొల్లాపూర్: పాస్టర్ ప్రవీణ్ మృతికి సోమవారం క్రైస్తవులు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.సామేల్, గౌరవ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌లు మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ సమాజాన్ని ఆవేదనకు గురిచేసిందన్నారు. క్రైస్తవుల రక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

బిజినేపల్లి: ఊర్కొండపేట ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లిన మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని మత్స్యకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లాజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితురాలికి ఆర్థిక, ఉద్యోగ భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు బంగారయ్య, ఈర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

కోడేరు: జిల్లా కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే మహనీయుల జాతర సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట బీఎస్పీ మండల అధ్యక్షుడు దర్గస్వామి, శంకర్‌లు విడుదల చేశారు. మహనీయుల జాతర సభకు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆదిసోమనాథ్, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



పెద్దముద్దునూర్‌లో హాజరైన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్: మండలంలోని పెద్దముద్దునూర్‌లో సోమవారం సీతారామాంజనేయ స్వామి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతిఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలన్నారు. సంప్రదాయాలను మరచిపో వద్దన్నారు. దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. స్వామివారికి అభిషేకం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల: స్థానిక కేదారేశ్వర చెన్నకేశవ స్వామి శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున గ్రామస్తులు రథోత్సవాన్ని (తేరు) ఘనంగా నిర్వహించారు. అంతకుముందు రథం కుంభం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఉత్సవ విగ్రహాలను తేరుపై ఉంచి ఆలయం వద్ద నుంచి పోచమ్మ చౌరస్తా వద్దకు రథాన్ని భక్తులు, గ్రామస్తులు లాగి తిరిగి ఎప్పటి లాగే యథాస్థానం వరకు తీసుకొచ్చారు. భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీరామ నామస్మరణ మార్మోగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చారు. కొత్త జంగిరెడ్డి, నర్సింహారెడ్డి, అనంతరెడ్డి, చిన్న జంగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరాముడి పట్టాభిషేకం

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీరామ పట్టాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామాచారి, సుదర్శనాచారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య పట్టాభిషేకం చేశారు. వికాస తరంగిణి సభ్యులతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.



శ్రీరామ పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాలలో వెలసిన అతి పురాతనమైన త్రికూట వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండోరోజు సోమవారం ఆలయంలో స్వామివారికి అభిషేకం, ఇతర పూజా కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. మంగళవారం రథోత్సవం నిర్వహిస్తునట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు



ఉప్పునుంతల: శ్రీరామ నవమిని పురస్కరించుకొని స్థానిక కేదారేశ్వర చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండు రోజులపాటు నిర్వహించే అంతరాష్ట్ర ఎద్దుల బండలాగుడు పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జూనియర్ విభాగం ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఆయా ప్రాంతాల నుంచి 11 జతల ఎద్దులు పాల్గొన్నాయి. వాటిలో నాలుగు జతల ఎద్దులను విజేతలుగా ఎంపిక చేశారు. మంగళవారం సీనియర్ విభాగం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించి రెండు విభాగాల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేయనునట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్త పెద్ద జంగిరెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, చిన్న జంగిరెడ్డి, నారాయణ్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ, మాజీ సర్పంచు సరిత తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి భూమిపూజ

తెలకపల్లి: మండలంలోని అనంతసాగర్‌లో సోమవారం ఎల్లమ్మ గుడి నిర్మాణానికి గ్రామస్తులు భూమి పూజ చేశారు. హైదరబాద్‌కు చెందిన దాతలు తాళ్లపల్లి ఈశ్వరయ్య, విష్ణువర్ధన్‌రావు, దాతల సహకారంతో ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చిన్నయ్య, బాల్‌చందర్, నారాయణగౌడు, తిరుపతిరావు, భాస్కరాచారి, వెంకటయ్య, రత్నయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం యువతకు వరం



లింగాల: రాజీవ్ యువ వికాసం పథకం యువతకు వరంలాంటిదని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాంలాల్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ చంద్రశేఖర్ అధ్యక్షతన పథకంపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ పథకంలో ఎంపికైన వారికి యూనిట్‌ను అనుసరించి రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు ఆర్థికసాయం అందుతుందన్నారు. ఈ నెల 14వ తేదీలోపు తగిన ధ్రువపత్రాలు అందజేయాలని కోరారు. ఎంపీఓ సురేందర్, కార్యదర్శులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహన

తెలకపల్లి: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పీఎంశ్రీ ట్వెండింగ్ కార్యక్రమంలో భాగంగా పాలెం కృషి విజ్ఞాన వ్యవసాయం కేంద్రాన్ని సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. పాలెం వ్యవసాయ కేంద్రంలో అధునాతన పరికరాలు, విత్తనాలు శుద్ధిచేసే విధానం, శుద్ధి చేసిన విత్తనాలను రైతులందించే పద్ధతి వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పంట పండించే విధానాలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. అనంతరం పిల్లలమర్రి, పార్కును సందర్శించారు. బిజినేపల్లి మండలం వట్టెం లోని వేంకటేశ్వర స్వామి దర్శించుకొని పూజలు చేశారు. హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డబ్బులు ఇవ్వాలని ఖాతాదారుల ఆందోళన



బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న ఖాతాదారులు

అచ్చంపేట రూరల్: బ్యాంకులో దాచుకున్న డబ్బులు వెంటనే ఇవ్వాలని సోమవారం కొంత మంది ఖాతాదారులు ఆందోళన చేశారు. పట్టణంలోని ఎస్‌బీఐ వద్ద ఖాతాదారులు నిరసన వ్యక్తం చేశారు. బ్యాంకు మేనేజరుతో తమ సమస్యను మొర పెట్టుకున్నారు. 2018 నుంచి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేసుకుంటున్నామని బ్యాంకులోని క్లర్క్ తమ ఖాతాల్లోని డబ్బులు మాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 సెప్టెంబర్‌లో డబ్బులు మాయమైనట్లు బ్యాంకు అధికారుల దృష్టికి వచ్చినా... డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ఖాతాదారులకు టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి మద్దతు పలికి మాట్లాడారు. అవసరాల కోసమని బ్యాంకులో డబ్బులు దాచుకుంటే ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఈనెలాఖరు వరకు డబ్బులు ఇవ్వకపోతే ఆర్ఎం కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై ఆర్ఎంకు ఫోన్ చేయగా స్పందించలేదు. బ్యాంకు మేనేజర్ హుస్సేన్‌బాషాను సంప్రదించగా ఖాతాదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అన్ని స్థాయిలో పూర్తి విచారణ పూర్తి అయ్యిందన్నారు. ఖాతాదారులందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈనెలాఖరు లోపల ప్రతి ఖాతాదారుడికి వడ్డీతో సహా డబ్బులు చెల్లిస్తామని, మరోసారి ఇలా జరగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. దీంతో ఖాతాదారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

చిన్నారుల్లో దృష్టి లోప నివారణకు చర్యలు



తాడూరు: చిన్నారులకు దృష్టి లోపం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలో యాదిరెడ్డిపల్లి అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు కంటి, మానసిక ఎదుగుదల పరీక్ష శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను మొదటి దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ అదనపు వైద్యాధికారి వెంకటదాసు, ప్రొగ్రాం అధికారి రవికుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రవంతి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

లింగాల: విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేస్తునట్లు మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జీల్గుపల్లి, జీల్గుపల్లితండా, మాడాపూర్, బాకారం, దత్తారం ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. కలెక్టర్ ద్వారా వరద ప్రభావిత పాఠశాలలకు మంజూరైన ప్రత్యేక నిధులతో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

తిమ్మాజిపేట: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పలు పాఠశాలల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు (ట్విన్నింగ్) ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధిస్తారని, సరిపడా తరగతి గదులు, విశాలమైన మైదానం తదితర సౌకర్యాలు ఉంటాయన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు సాయిబాబా, రఘు, రాంబాబు, లక్ష్మయ్య, శ్రీదేవి, కార్తీక్, సుధాకర్‌గౌడ్, పరాందాములు, సింహ్మయ్య, సీఆర్పీలు వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్ష

తెలకపల్లి: మండలంలోని కారువంగలో పల్లె దవాఖానాను ప్రారంభించాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ రెండేళ్ల కిందట రూ.12 లక్షలతో పల్లె దవాఖానా నిర్మించారని ఇప్పటికీ అందుబాటులోకి రాలేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పల్లెదవాఖానాను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపాస్ లక్ష్మణ్, మల్లేష్, భగవంతు, కృష్ణయ్య, చిన్న, వెంకటయ్య, కాశన్న, మహిళలు పాల్గొన్నారు.



పేదల జీవన ప్రమాణాలు పెంచుదాం

నాగర్‌కర్నూల్ రూరల్: పేదల జీవన ప్రమాణాలు పెంచేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నర్సాయిపల్లి, పెద్దముద్దునూర్ గ్రామాల్లో లబ్ధిదారులకు ఆయన సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఆర్థిక భారం తగ్గించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో నాణ్యమైన సన్న బియ్యం

పెంట్లవెల్లి: రేషన్ దుకాణాల్లో నాణ్యమైన సన్న బియ్యం ప్రభుత్వం అందజేస్తుందని తహసీల్దార్ విజయసింహ అన్నారు. సోమవారం మండలంలోని మంచాలకట్టలో సన్నబియ్యంను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. వెంకటేశ్వర్లు, నిరంజన్, గోవింద్, రాఘవేంద్ర, కురుమయ్య, బాలరాజు, బిచ్చన్న, చిన్నరాములు, కురుమయ్య, స్వాములు పాల్గొన్నారు.



మంచాలకట్టలో రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న తహసీల్దార్ విజయసింహ

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

లింగాల: మండల కేంద్రంలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయం ఎదుట నాయకుడు నవీన్ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. విష్ణు, లింగస్వామి, మహేష్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోడేరు: మండలంలోని జనుంపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. మన్సూర్‌కు రూ.34 వేలు, అంకె జ్యోతికి రూ.35 వేలు, పస్పుల రాములమ్మ రూ.22 వేలు, పర్లగొర్ల కృష్ణయ్యకు రూ.17,500ల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నాయకులు శ్రీను, లబ్ధిదారులు ఉన్నారు.

హమాలీలుగా అవకాశం ఇవ్వండి

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని మద్యం డిపోలో హమాలీలుగా పని చేసేందుకు అవకాశం కల్పించాలని పలువురు యువకులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన శ్రమశక్తి హమాలీ సంఘం యువకులు మద్యం డిపోకు వెళ్లి డిపో మేనేజర్ లేక పోవడంతో స్టోర్ ఇన్‌చార్జ్‌ను కలిసి సమస్యను వివరించారు. తమకు ఉపాధి కల్పించాలని కోరారు.

ప్రజా సమస్యల కోసమే ప్రజావాణి

వెల్దండ: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కార్తీక్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. అనంతరం ఆయా గ్రామాల్లో నెలకొన్న భూసమస్యలపై తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఓ శోభారాణి, శ్రీమతి, ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు: ఒకరికి గాయాలు

వెల్దండ: మండలంలోని కొట్రగేట్ సమీపంలో కారు, బైక్ ఢీకొని ఒకరికి గాయాలైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి నుంచి కుప్పగండ్లకు బైక్‌పై కిరణ్ వెళ్తుండగా మార్గమధ్యలో కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు బైక్‌ను వెనక నుంచి ఢీకొన్నది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న కిరణ్‌కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వెల్దండలోని యెన్నమ్స్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్ బాధితుడిని ఆస్పత్రిలో పరామర్శించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దండ: మండలంలోని పోతేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి సోమవారం గ్రామానికి చెందిన గణపతిగౌడ్ రూ.21వేలు ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ, నాయకులు సైదయ్య, అల్లాజీ, నిరంజన్‌గౌడ్, శివ, ఇదమయ్యగౌడ్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

మహిళ అదృశ్యం: కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: మహిళ అదృశ్య ఘటనలో సోమవారం కేసు నమోదైంది. ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం కోడేరు మండలం తీగలపల్లి గ్రామానికి చెందిన కుర్మమ్మ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ నెల 1న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లింది. కుటుంబసభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబసభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం



కల్వకుర్తి రూరల్: రెవెన్యూ డివిజన్ రైస్ మిల్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం పట్టణంలోని శుభం గార్డెన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. మిల్లర్స్ అసోసియేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. డివిజన్ అధ్యక్షుడిగా బీచని బాలకృష్ణ, కార్యదర్శిగా పోల విజయ్ కుమార్, కోశాధికారిగా ఎనమనగండ్ల రవి, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, గోవింద శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రమేష్, ఉప కార్యదర్శిగా ప్రభాకర్, కృష్ణ, రవి, హరికృష్ణలు బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య సలహాదారులుగా జూలూరు రమేష్ బాబు, మాచిపెద్ది రామస్వామి, గోపిరెడ్డి రామిరెడ్డి, గుబ్బ వెంకటేష్, గోవింద కృష్ణయ్య, రాజశేఖర్ రెడ్డి, మేడిశెట్టి వేణుగోపాల్, గుండె కృష్ణయ్య ప్రమాణం స్వీకారం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవి, కోశాధికారి నవీన్ తోపాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దు



నాగర్‌కర్నూల్ క్రైం: దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరాం ఆర్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులకు దివ్యాంగుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీరాం ఆర్య మాట్లాడుతూ దివ్యాంగులను హింసిస్తే ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని, రూ. 50 వేల నుంచి రూ.5 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. దివ్యాంగులకు సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

వెల్దండ: మండలంలోని దుబ్బతండా, అల్లంతోట బావితండాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మహబూబ్‌నగర్, కల్వకుర్తి ఎక్సైజ్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సారా తయారీకి నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అలాగే 4 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సీఐ బాలకృష్ణారెడ్డి, కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి, ఎస్ఐ వివేక్, సిబ్బంది ఉన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

తాడూరు: పౌష్టికాహారంతో ఆరోగ్యం ఉంటారని హెచ్ఎం తిరుపతయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఐతోల్ ప్రాథమిక పాఠశాల (హెచ్‌సీ)ఆవరణంలో పౌష్టికాహారంపై ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థులు వైద్యులుగా వ్యవహరించి పౌష్టికాహారం వల్ల కలిగే లాభనష్టాలను వివరించారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

పెంట్లవెల్లి: రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని సొసైటీ పరిధిలో ఉన్న కొండూరు, మల్లేశ్వరం, మంచాలకట్ట, మాధవస్వానగర్, సోమశిల, ఎంగంపల్లి తండా, రామాపురం గ్రామాలకు చెందిన రైతులు ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ విజయరామారావు మాట్లాడుతూ సొసైటీలో దాదాపు 499 మంది రైతులు రూ.3.26 కోట్ల రుణాలు తీసుకున్నారని అందులో ఏ ఒక్కరికి రుణమాఫీ కాలేదన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు హైదరాబాద్ సొసైటీలోని కమిషనర్ ఉదయ్‌కుమార్‌ను, స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రుణమాఫీ చేయనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు విజయసింహకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేష్, మండల సీనియర్ నాయకులు రాజేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, సురేందర్‌గౌడ్, ఎస్కే ఖాజా, రామచందర్, సత్యం, రఫియోద్దీన్, రైతులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు